మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

చురుగ్గా రుతు పవనాలు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
జడ్చర్లలో 10.68 సెం.మీ వర్షం
మరో 5 రోజుల పాటు వానలు
పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

› 2

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 14.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 9 ‖ వెల (Price) రూ.6.50

తదియ

శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-51. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ పగలు 3-47 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 12-21 వరకు. వర్జ్యం: ఉదయం 7-39 నుంచి ఉదయం 9-20 వరకు. రాహుకాలం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-37 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-42 నుంచి ఉదయం 7-18 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-41 నుంచి రాత్రి 7-21 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రా 9-39 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గద్దర్‌కు › 9 అవమానం

- ఆయన ఫొటో లేకుండానే జ్ఞాపిక
- ఆహ్వాన పత్రికల్లోనూ కనిపించలే
- ఆంధ్రా సినీ పెద్దల లాబియింగ్‌కు తలొగ్గిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బీ నర్సింగరావు కమిటీ సూచనలను పక్కనపెట్టి అవార్డు పేరులో మార్పు
- నెటిజన్లు, ప్రజల నుంచి తీవ్ర విమర్శలు
- నేడు గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానం

ఇక కిరాణాషాపుల్లోనూ

కేవైసీ › 8 అప్‌డేట్

ఆర్‌బీఐ కీలక నిర్ణయం

మరో యుద్ధం

ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

- అణు స్థావరాలే లక్ష్యంగా 200కుపైగా ఫైటర్‌జెట్స్‌తో దాడి
- 24 గంటల్లో రెండుసార్లు దాడులు
- ఆర్మీ చీఫ్ బాఘేరీ, రెవెల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ హతం
- పలువురు అణుశాస్త్రవేత్తలు మృతి
- ఇది ఆపరేషన్ రైజింగ్ లయన్
- ఇరాన్ గుండెలపై దాడి: నెతన్యాహూ
- డ్రోన్లతో ఇరాన్ ప్రతీకార దాడులు
- కఠిన శిక్ష తప్పదు: ఖమేనీ హెచ్చరిక

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

దుబాయ్, జూన్ 13: పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంతో ఇప్పటికే ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, తాజాగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం మొదలైంది. ఇరాన్ అణుస్థావరాలు లక్ష్యంగా శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడింది. అనంతరం 24 గంటలు గడవకముందే శుక్రవారం అర్ధరాత్రి మరోసారి విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు ఉన్నత సైనిక అధికారులు మరణించగా, ఇరాన్ అణు, క్షిపణి స్థావరాలు ధ్వంసమైనట్టు తెలిసింది. ఇరాక్‌తో 1980లో జరిగిన భీకర యుద్ధం తరువాత తిరిగి ఆ స్థాయిలో › 5వ పేజీలో

మరో 4000 కోట్ల రుణానికి ఇండెంట్ › 3

సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టిన ప్రభుత్వం

17న ఈ-వేలం ద్వారా తీసుకోనున్న సర్కారు

డీఏ 3.64%

- 2023 జనవరి 1 నుంచి వర్తింపు
- 28 వాయిదాల్లో ఎరియర్స్ చెల్లింపు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం › 9

కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసు జారీ

లై డిటెక్టర్ టెస్ట్‌కు సీఎం సిద్ధమా?

- ఏసీబీ నోటీసులపై రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు వస్తా
- ఇప్పటికీ రూ.44 కోట్లు ఎఫ్‌ఈ ఖాతాలోనే
- ఓటుకు నోటు కేసుకు పదేండ్లు పూర్తయినయ్
- పరిపాలన చేతగాక రేవంత్‌రెడ్డి నాటకాలు
- ఇకనైనా కుటిల ప్రయత్నాలు మానుకో: కేటీఆర్

> అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని ముఖ్యమంత్రి.. నోటీసుల పేరుతో ప్రజల దృష్టి మరల్చేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నడు. పూటకో వేషం వేస్తూ రోజుకో కుట్ర పన్నుతున్నడు. ఎన్ని నోటీసులిచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని వదిలిపెట్టేది లేదు. తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు. -కేటీఆర్

హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): ఫార్ములా-ఈ రేస్ కేసులో పదే పదే నోటీసుల డ్రామాలు ఆపి, లై డిటెక్టర్ టెస్ట్‌కు వచ్చే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉన్నదా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈనెల 16 (సోమవారం)న విచారణకు రావాలని ఏసీబీ ద్వారా నోటీసులు పంపడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎక్స్ వేదికగా స్పందించిన అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఫార్ములా-ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుంచి పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఆ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నాయని స్పష్టంచేశారు. వాటిని వెనక్కి తెప్పించడం చేతకాని సీఎం మరోసారి ఏసీబీ ద్వారా తనకు నోటీసులు పంపారని విమర్శించారు. హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములా-ఈ రేస్‌ను అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజాధనాన్ని వెనక్కి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని మండిపడ్డారు. నోటీసుల › 2వ పేజీలో

కలలను కూల్చిన విమానం

- చనిపోయిన భార్య చివరి కోరికను తీర్చి
- చివరకు ఆమె దగ్గరికే వెళ్లిపోయిన భర్త
- పెండ్లయిన రెండ్రోజులకే నవవరుడి మృతి
- పెండ్లి కుదిరిందన్న ఆడబిడ్డ ఆనందం ఆవిరి
- భర్త బర్త్‌డే కోసమని భార్య.. సర్జరీకి ఓ చెల్లి
- కొడుకు కొన్న కొత్తింటిని చూద్దామనుకొని..
- చూడకుండానే వెళ్లిపోయిన వృద్ధ దంపతులు
- హృదయాలను మెలిపెడుతున్న విమాన ప్రమాద మృతుల కన్నీటి కథలు.. వ్యథలు

> అహ్మదాబాద్, జూన్ 13: భారత్‌లోనే తన అస్థికలను కలపాలన్న భార్య చివరి కోరికను తీర్చడానికి వచ్చిన భర్త.. కొడుకు కొత్తగా కట్టుకున్న ఇంటిని చూద్దామనుకున్న తల్లిదండ్రులు.. పెండ్లి నిశ్చయం కావడంతో కొత్త జీవితాన్ని ఊహించుకొంటున్న యువతి.. భర్త పుట్టిన రోజును కలిసి జరుపుకోవాలని ఆశపడ్డ భార్య.. కల నెరవేరిందన్న ఆనందంలో ఎయిర్‌హోస్టెస్.. సర్జరీ కోసం వచ్చిన ఆడబిడ్డ.. లండన్‌కు వెళ్లి ఎంజాయ్ చేద్దామనుకొన్న సిస్టర్స్.. గురువారం ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో అసువులుబాసిన ఒక్కొక్కరి కన్నీటి కథలివి! › 6